**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.27.08.2018.**

# <u>ఛీటింగ్‌కు పాల్పడిన నిందితుడికి 2 సం॥ల జైలు శిక్ష మరియు జరిమానా</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం.నెం.655/2015 సెక్షన్ 420, 407 ఐ.పి.సి** కేసులో నిందితుడైన గుంటూరు జిల్లా తాడేపల్లి మండలానికి చెందిన లంకా కిరణ్ కుమార్ (32)పై ది.27.8.18న ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం రుజువైనందున నిందితుడికి 2 సం॥ల జైలు మరియు రూ.1000/-ల జరిమాని విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి భవానీపురం ముత్తూట్ ఫైనాన్స్‌లో గుమాస్తాగా పని చేస్తూ, ది.28.12.15న ఫైనాన్స్ డబ్బులు వసూలు చేసి తిరిగి వస్తున్న సమయంలో మూర్ఛవచ్చి పడిపోయానని, తేరుకుని లేచేసరికి తన వద్ద బ్యాగులో ఉన్న రూ.2 లక్షల కలెకక్షన్ నగదు కనబడలేదని ఫిర్యాదు భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది. పోలీసుల దర్యాప్తులో ముందస్తు పథకం ప్రకారం ఫైనాన్స్ కలెక్షన్ సొమ్మును కాజేయాలనే ఉద్ధేశ్యంతో మూర్ఛవచ్చి పడిపోయినట్లు నటించి తప్పుడే ఫిర్యాదుతో పోలీసులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసినట్లు వెల్లడైంది.

ఈ కేసు దర్యాప్తులో భాగంగా నేరం రుజువుకావడంతో ఏపిపి కుమారి వై.సత్యవేణి గారి వాదనల మేరకు, ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీ జి.భూపాల్ రెడ్డి గారు ది.27.08.2018న నిందితుడికి 2 సం॥ల జైలు శిక్ష మరియు రూ.1000/-ల జరిమానా విధించడం జరిగింది.

---xx---